





## నడినెత్తిన నిప్పులు



బోసిపోయిన చిత్తూరులోని గాంధీ సర్కిల్

సూరీడు నిప్పులు కురిపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రత అంతకంతకు పెరుగుతోంది. శుక్రవారం నగరి, నిండ్ర, విజయపురం మండలాల్లో 43.6, తవణంపల్లెలో 43.2, ఎస్ఆర్‌పురంలో 43.1. డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతా మండలాల్లో.. పుంగనూరు, చౌడేపల్లె, బంగారుపాళ్యంలో 41.3, గుడిపాల, కార్వేటి నగరంలో 41.0, సోమల 41.5, గుడుపల్లె 41.1, ఐరాల, పులిచెర్ల, రొంపిచెర్ల 40.5, గంగవరం, 40.4, చిత్తూరు 40.2, జీడీ నెల్లూరు 40.1, పాలసముద్రం 40.0, పెనుమూరు, పలమనేరుల్లో 39.8, కుప్పం 39.9, యాదమరి, శాంతిపురం, పెద్దపంజాణిల్లో 39.4, వెదురుకుప్పం 39.3, వి.కోట 38.7, పూతలపట్టు 38.6, బైరెడ్డిపల్లె 37.6, రామకుప్పం 37.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఈ ఎండల తీవ్రతతో ఉదయం తొమ్మిది గంటలు దాటాక బయటకు రావాలంటే జనం అల్లాడిపోతున్నారు.

- చిత్తూరు కలెక్టరేట్

## ఓటంటే మాట కాదురా..

ఓటంటే మాట కాదురా.. ప్రగతికి బాటరా.. అంటూ డప్పు, డోలు వాయిస్తూ కళాజాత బృందం చిత్తూరులో ఓటర్లను చైతన్య పరుస్తోంది. జిల్లా ఎన్నిక అధికారి షన్మోహన్ ఆదేశాల మేరకు గత ఎన్నికల్లో సమస్యాత్మక, తక్కువ పోలింగ్‌శాతం నమోదైన కేంద్రాల్లో స్వీప్ బృంద సభ్యులు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం నగరంలోని ప్రధాన కూడళ్లు, జనసమ్మర్ద ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. స్వీప్, కళాజాత బృంద సభ్యులు పాల్గొన్నారు.

- చిత్తూరు

ఓటుపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృంద సభ్యులు




ఎన్నికల వేళా జగనన్న పన్ను పోటు పొడిచారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నీ పన్ను పెంచుకుంటూ... పోతున్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ నుంచి పట్టణ ప్రజలపై 15 శాతం ఆస్తి పన్ను పెరిగింది. ఇలా పన్నులు పెంచేస్తే ఎలాగంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి




### తాజాగా రూ.31 కోట్ల పన్నులు వసూలు

ప్రస్తుతం జిల్లాలోని ఓ నగర, నాలుగు పురపాలిక సంస్థల నుంచి రూ.38.85 కోట్ల పన్ను వసూలు లక్ష్యం ఉండగా, ఏప్రిల్ 1 నుంచి ఆ లక్ష్యం రూ.44.65 కోట్లుగా మారింది. అంటే రూ.5.80 కోట్లు పెరిగింది. ఈ భారం ఇక పట్టణ ప్రజలు మోయక తప్పదు. మార్చి నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే, వడ్డీ మాఫీ అవుతుందని అయా మున్సిపాలిటీల అధికారులు రూ.38.85 కోట్ల వసూళ్ల లక్ష్యంలో రూ.31 కోట్లు వసూలు చేశారు. ఒక్క చిత్తూరు మున్సిపాలిటీ నుంచే అత్యధికంగా రూ.18.57 కోట్లను రాబట్టారు.

# పట్టణ ప్రజలపై జగనన్న పన్నుపోటు

● ఈ నెల నుంచి 15 శాతం పెరిగిన ఆస్తిపన్ను ● జిల్లాలో రూ.5.80 కోట్ల భారం ● నాలుగేళ్లుగా ఏటా పెరుగుతున్న వైనం


వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెంచుతున్న పన్నుల కారణంగా ప్రజలు ఆర్థికంగా కుదేలవుతున్నారు. టీడీపీ హయాంలో ఉన్న పన్ను విధానాన్ని వైసీపీ మార్చేసింది. అద్దె విలువ ఆధారిత పన్ను నుంచి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానానికి 2021-22 నుంచి జగన్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. భవనంతో పాటు చుట్టూ ఖాళీ వదిలితే దానికి ప్రస్తుతం పన్ను విధిస్తున్నారు. దీనివల్ల మున్సిపాలిటీలకు గణనీయంగా ఆదాయం పెరగ్గా, సామాన్యులపై భారం పడింది. ముందుగా భూమి, భవనం విలువలో 0.13 శాతాన్ని ఆస్తి పన్నుగా నిర్ణయించారు. దీనిపై ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో అదంతా ఒకసారి కాకుండా ఏటా 15 శాతం పెంచుకునేలా ప్రతిపాదించారు. ఇలా ఏటా 15 శాతం ఆస్తి పన్ను పెరుగుతూ వస్తోంది. నివాస భవనాలకు 0.15, వాణిజ్య భవనాలకు 0.30, ఖాళీ స్థలాలకు 0.20 శాతం వంతున పన్ను విధిస్తున్నారు. ఈ నెల 1 నుంచి 15 శాతం పన్ను నాలుగోసారి పెరిగింది. జిల్లాలోని ఓ నగర, నాలుగు పురపాలిక సంస్థల ప్రజల మీద సుమారు రూ.5.80 కోట్ల భారం అదనంగా పడనుంది.

| మున్సిపాలిటీ | ప్రస్తుత ఆస్తి పన్ను | ఏప్రిల్ 1 నుంచి పెరిగే పన్ను | మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| చిత్తూరు | 22.70 | 3.40 | 26.10 |
| పుంగనూరు | 4.84 | 0.72 | 5.56 |
| కుప్పం | 4.91 | 0.73 | 5.64 |
| నగరి | 3.43 | 0.51 | 3.94 |
| పలమనేరు | 2.97 | 0.44 | 3.41 |
| మొత్తం | 38.85 | 5.80 | 44.65 |

### అప్పట్లో ఐదేళ్లకోసారి.. ఇప్పుడు ఏటా..

పాత పద్ధతిలో ఐదేళ్లకోసారి ఆస్తి పన్ను సవరించాలన్న నిబంధన ఉన్నా అది అమలయ్యేది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2002లో ఇళ్లకు, 2007లో వాణిజ్య భవనాలకు సవరించారు. వైసీపీ ప్రభుత్వం ఏటా 15 శాతం ఆస్తి పన్ను పెంచేందుకు ఉత్తర్వులు ఇవ్వడం, స్థానిక సంస్థలు ఆమోదముద్ర వేయడంతో ప్రజల మీద భారం పడుతోంది. ఆస్తి మూలధన విలువ ఆధారంగా పన్ను వేసే విధానాన్ని తీసుకొచ్చి అమలు చేస్తోంది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన విధానంతో ఏటా పన్ను పెరుగుతూ వస్తోంది. ఈ నెల నుంచి పెంపునకు ఇప్పటికే అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. మొదటి ఆరు నెలలకు సంబంధించిన డిమాండ్ నోటీసుల జారీకి సన్నాహాలు జరుగుతున్నాయి. దీంతో భవన యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీని కారణంగా అద్దెలు కూడా పెంచాల్సి వస్తోంది. పట్టణాల్లో అద్దెకు ఉంటున్నవారి మీద కూడా పరోక్షంగా భారం పడుతోంది. దీనికితోడు రిజిస్ట్రేషన్ వాల్యూ, ఫీజులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పెంచుతున్న నేపథ్యంలో.. వాల్యూతో సంబంధమున్న ఆస్తి పన్ను కూడా ఇక నుంచి క్రమంగా పెరుగుతూ ఉంటుంది.

# వలంటీర్లకూ.. జగనన్న మోసం



రేషన్ పంపిణీ పర్యవేక్షణకు చెల్లించని రూ.1.20 కోట్ల ప్రోత్సాహకం

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5: వలంటీర్లు నా సైన్యం.. అని చెప్పే సీఎం జగన్, వారినీ మభ్యపెట్టారు. రేషన్ పంపిణీ పర్యవేక్షణకు ఇస్తామన్న పారితోషికం విషయంలో మాట తప్పి.. చివరకు ఆ మొత్తాన్నీ ఇవ్వలేదు. జిల్లాలోని వలంటీర్లకు రూ.1.2 కోట్ల బకాయి ఉంది. రేషన్ పంపిణీ ప్రక్రియలో అవకతవకలను నివారించేందుకు జనవరి నుంచి వలంటీర్లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీనికిగాను నెలకు రూ.750 చొప్పున అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని డిసెంబరులో సీఎం జగన్ చెప్పారు. ఆ తర్వాత మాట మార్చారు. రూ.750కి బదులు మార్చి నెలాఖరులోగా రూ.500 చొప్పున మూడు నెలలకు రూ.1500 చెల్లిస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తామన్నారు. ఆ మూడునెలలు ముగిసి ఏప్రిల్ నెల కూడా వచ్చేసింది. ఇప్పటికీ ఒక నెలకు కూడా అదనపు ప్రోత్సాహకం చెల్లించలేదు. ఇలా జిల్లాలోని 612 సచివాలయాల పరిధిలో సుమారు 8200 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. ఒక్కో వలంటీరుకు అదనపు పారితోషికం రూపేణా రూ.500 చొప్పున ప్రతి నెలా సుమారు రూ.40 లక్షలు.. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు కలిపి రూ.1.20 కోట్ల బకాయిలున్నాయి. దీనిపై డీఎస్వో శంకరన్‌ను వివరణ కోరగా, తమకు పూర్తి వివరాలు అందలేదని, వస్తే తెలియజేస్తామని పేర్కొన్నారు.

# ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ మణికంఠ

● సీ-విజిల్ ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తాం
● శాంతి భద్రతల పరిరక్షణకు కృషి ● నూతన ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, ఏప్రిల్ 5: అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసుశాఖ ముందున్న లక్ష్యమని నూతన ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. శుక్రవారం ఆయన పోలీసు కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో ఉండటంతో నిత్యం వాహనాల తనిఖీలు ఉంటాయన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా చూస్తామని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధానంగా సీ-విజిల్ ఫిర్యాదులపై తక్షణం స్పందించామని చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను పటిష్ఠం చేస్తామన్నారు. త్వరలోనే అన్ని డివిజన్ల పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించి.. పక్కా ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడించారు. అనంతరం పలువురు పోలీసు అధికారులు ఎస్పీకి అభినందనలు తెలిపారు.



గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# పసలమందలో గంజాయి సాగు

● ఎస్ఈబీ అదుపులో నిందితుడు

వి.కోట, ఏప్రిల్ 5: వి.కోట మండలం చింతమాకుల పల్లె పంచాయతీ పసలమందలో గంజాయి సాగు చేస్తున్న సంపత్(45)ను ఎస్ఈబీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడు ఇంటివద్దే గంజాయి మొక్కలను సాగు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సీఐ లింగప్ప ఘటనాస్థలానికి చేరుకున్నారు. నిందితుడి ఇంటి వద్ద గంజాయి సాగును నిర్ధారించుకుని ఎస్ఈబీ వారికి సమాచారాన్ని తెలియజేశారు. వారు గ్రామానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఈబీ పోలీసులు తెలిపారు. ఇప్పుడే సాగు చేస్తున్నాడా..? లేక గతంలోనూ సాగు చేశాడా..? అన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. ఇటీవల వి.కోటలో గంజాయి సరఫరా, విక్రయాలు పెరిగినట్లు తెలియడంతో పోలీసులు అప్రమత్తమై దాని నివారణకు చర్యలు చేపడుతున్నారు.

## పలమనేరులో రూ.16.5 లక్షల పట్టివేత

పలమనేరు, ఏప్రిల్ 5: పలమనేరు గంటావూరు కాలనీలోని అస్లాం వద్ద శుక్రవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో పోలీసులు రూ.16.5 లక్షలు పట్టుకొన్నారు. తమకు అందిన సమాచారం మేరకు వీరు తనిఖీ చేసి ఈ మొత్తాన్ని గుర్తించారు. వెంటనే ఎఫ్ఎస్‌టీ అధికారులకు సమాచారమిచ్చారు. ఎఫ్ఎస్‌టీ అధికారి రుషివర్మ తదితరులు అక్కడకు చేరుకున్నారు. డబ్బుకు సంబంధించి విచారించగా.. తనవద్ద బిల్లులు ఉన్నాయని అస్లాం చెప్పారు. వాటిని తీసుకురావాలని ఎఫ్ఎస్‌టీ అధికారి సూచించారు. పలమనేరులో కొందరి నుంచి నగదుకు సంబంధించి కొన్ని బిల్లులను అస్లాం తీసుకొచ్చి ఇచ్చారు. ఎఫ్ఎస్‌టీ అధికారులు రాత్రి 12 గంటల వరకు కూడా బిల్లులు పరిశీలిస్తున్నారు. పట్టుబడిన రూ.16.50 లక్షలకు గాను అతడు రూ.15.80 లక్షలకు బిల్లులు తీసుకొచ్చి చూపారని, మిగిలిన మొత్తానికి కూడా బిల్లులు తెస్తే సరిపోతుందని అధికారులు మీడియాకు లీకులిచ్చారు.

### ఎందుకిలా.. ?

సాధారణంగా ఎన్నికల నిబంధనల మేరకు నగదు పట్టుకొన్నప్పుడే ఆధారాలు చూపించాలి. లేదంటే ఆ నగదును అధికారులు పంచనామా రాసి సీజ్‌చేయాలి. ఆ తర్వాత బిల్లులు చూపి నగదు తీసుకోవచ్చు. వారం క్రితం పలమనేరులోనే లక్ష్మి అనే మహిళ ఇంట్లో పోలీసులు తనిఖీచేసి రూ.16 లక్షలు పట్టుకొని వెంటనే ఎఫ్ఎస్‌టీం అధికారులకు సమాచారమిచ్చారు. వాళ్లు వచ్చి వెంటనే ఆ నగదును సీజ్ చేశారు. శుక్రవారం రాత్రి మాత్రం బిల్లులు తెచ్చేందుకు గంటల వ్యవధి ఎందుకు ఇచ్చారన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఎస్ఐ సహదేవిని వివరణ కోరగా.. నగదు పట్టుకోవడం వరకు తమ విధి అని తరువాత విచారణ ఎఫ్ఎస్‌టీ అధికారులు చూస్తారని తెలిపారు.

# అత్తింటి ఆరళ్లకు గర్భిణి బలి!

● అనుమానాస్పద రీతిలో మరణం
● మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు



మౌనిక మృతదేహం



మౌనిక పెళ్లినాటి ఫొటో

కుప్పం, ఏప్రిల్ 5: అత్తింటి ఆరళ్లకు నాలుగు నెలల గర్భిణి బలి అయింది. ఇప్పటికే రెండేళ్ల చిన్నారికి తల్లి అయిన మౌనిక (23) అత్తింటిలో అనుమానాస్పద రీతిలో మృతి చెందింది. మృతురాలి తల్లి మంజుల, సోదరుడు రాజు కథనం మేరకు.. చిత్తూరుకు చెందిన మంజుల కుమార్తె మౌనికకు, కుప్పం పట్టణం శాంతినగర్‌కు చెందిన గీత, రెడ్డెప్పల కుమారుడు శివకుమార్‌తో 2001లో వివాహమైంది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. 'నాలుగు నెలల గర్భిణి అయిన మౌనికను అత్తింటివారు సరిగ్గా చూసేవారు కాదు. సరిగా భోజనం కూడా పెట్టేవారు కాదు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఆమె భర్త శివకుమార్ తరచూ హింసించేవాడు. మరిది రూపేశ్ కూడా వీరికి జతకలిసేవాడు' అని మృతురాలి కుటుంబీకులు ఆరోపించారు. మూడు రోజుల క్రితం కుప్పంలోని బంధువుల ఇంటికి వచ్చిన తాను.. నాలుగైదుసార్లు మౌనికకు ఫోన్ చేసినా తీయలేదని మంజుల చెప్పారు. కూతురిని కలవకుండానే చిత్తూరుకు వెళ్లిపోయానన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అత్తింటిలో మౌనిక ఫ్యాన్‌కు ఉరివేసుకున్న రీతిలో మృతి చెంది కనిపించింది. ఈ విషయం తెలిసి డీఎస్పీ శ్రీనాథ్, కుప్పం అర్బన్ ఎస్ఐ షణ్ముగం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి అత్తింటి వారిని ఆరా తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మౌనిక మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మౌనికను ఆమె భర్త శివకుమార్, అత్త గీత, మామ రెడ్డెప్ప, మరిది రూపేశ్ వేధింపులకు గురి చేసి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని తల్లి మంజుల, సోదరుడు రాజు ఆరోపిస్తున్నారు. పోలీసులకు కూడా ఇదే విషయం ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ షణ్ముగంను వివరణ కోరగా.. మౌనికను అత్తింటివారు వేధింపులకు గురి చేశారన్న మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని చెప్పారు. ఇప్పటికే మౌనిక అత్తింటివారందరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## జేఈఈ మెయిన్స్ 14 మంది గైర్హాజరు

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 5: జిల్లాలో జేఈఈ మెయిన్స్ సెషన్-2 పరీక్షలు రెండో రోజైన శుక్రవారం కూడా జరిగాయి. వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రంలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో 172 మందికిగాను 158 మంది హాజరవగా, 14 మంది గైర్హాజరైనట్లు సిటీ కోర్డినేటర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## నేటినుంచి సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 5: జిల్లాలో శనివారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్మెంట్-2 (వార్షిక) పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో దేవరాజు, జిల్లా ఉమ్మడి పరీక్షల కేంద్రం కార్యదర్శి హేమారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతుల వరకు ఓఎంఆర్ విధానంలో పరీక్షలు జరుగుతాయన్నారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రతి రోజూ ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తొమ్మిదో తరగతికి ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలు ఎంఆర్‌సీలకు చేరగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

# వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలూ నాశనం

● చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు రాజన్

చిత్తూరు సిటీ, ఏప్రిల్ 5: వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ ఆరోపించారు. ఇలా, గాడి తప్పిన పాలనను సక్రమమైన మార్గంలో పెట్టాలంటే మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. చిత్తూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన చిత్తూరు పార్లమెంటు పరిధిలోని టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు టీడీపీ అని పేర్కొన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత అన్నారు. ఖజానా ఖాళీ అయిన రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి టీడీపీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ గతంలో మద్యాన్ని విక్రయించడానికి అధికార యంత్రాంగాన్ని వినియోగించిన వైసీపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి ఎందుకు వినియోగించడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సక్రమంగా పింఛన్లు అందించని కారణంగా సుమారు 32 మంది మరణించారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఇందుకు సీఎం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు సురేంద్రకుమార్, మోహన్‌రాజ్, జనసేన పార్టీ నేతలు ఆరణి కవిత, మురళి రెడ్డి, బీజేపీ నేతలు అట్లూరి శ్రీనివాసులు, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ (శనివారం) : సా. 6.30

సహరి (ఆదివారం) : ఉ. 4.44

## బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

చిత్తూరు, ఏప్రిల్ 5: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ షన్మోహన్ అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మున్సిపల్ పార్కు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో కొత్త గా ఓటు హక్కును వినియోగించుకునే యువత కుల, మతాలను చూడకుండా, ప్రజలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డీఆర్వో పుల్లయ్య, నగరపాలక కమిషనర్ అరుణ, సాంఘిక సంక్షేమం, సాధికారిత అధికారి రాజ్యలక్ష్మి, దళిత సంఘాల నేతలు మునస్వామి, బాబు, రాజ్‌కుమార్, టి.గోవిందన్ తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎస్పీ మణికంఠ పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఏఎస్పీలు అరీఫుల్లా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ షన్మోహన్

## ఘనంగా రాజగోపాల్‌నాయుడు జయంతి

తవణంపల్లె, ఏప్రిల్ 5: మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్‌నాయుడు జయంతి వేడుకలను తవణంపల్లె మండలంలోని దిగువమాఘం రాజన్న పార్కులో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, గల్లా రామచంద్రనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌నాయుడు విగ్రహానికి గల్లా దంపతులు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. అలాగే గల్లా అరుణకుమారి మనవడు, సినీ హీరో అశోక్ జన్మదినం సదర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. టీడీపీ మండల గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, సర్పంచ్ గోపి, మాజీ సర్పంచ్ కుమార్‌నాయుడు, పలువురు నాయకులు, దిగువమాఘం, పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.


రాజగోపాల్‌నాయుడి విగ్రహానికి పూలమాల వేసిన గల్లా దంపతులు

## నగరి మండలంలో క్రికెట్ కిట్ల జోరు!

నగరి ఏప్రిల్ 5: ఎన్నికలలో యువతను ఆకర్షించాలన్న ఉద్దేశంతో నగరి మండలంలో క్రికెట్ కిట్ల పంపిణీ జోరుగా సాగుతోంది. వైసీపీ నాయకులు కొందరు ఆయా పంచాయతీల పరిధిలో క్రికెట్‌కిట్లను మంత్రి రోజా తరపున అందిస్తున్నట్లు సమాచారం.

## 95 శాతం పింఛన్ల పంపిణీ

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 5: జిల్లాలో బుధవారం మొదలైన సామాజిక పింఛన్ల పంపిణీ మూడో రోజైన శుక్రవారానికి సాయంత్రం 6.30 గంటల సమయానికి 95 శాతం పూర్తి చేసినట్లు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. జిల్లాలో 2,73,304 మందికిగాను 2,60,974 మందికి (95.49శాతం) పింఛన్లు పంపిణీ చేయగా, 12,330 మందికి ఇవ్వాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు.

## వరసిద్ధుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ఐరాల(కాణిపాకం), ఏప్రిల్ 5: స్వయంభు కాణిపాక వరసిద్ధుడిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరిని ఈవో వెంకటేశు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి, దర్శన ఏర్పాట్లు చేశారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్, ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.


న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయికి జ్ఞాపికను అందిస్తున్న ఈవో వెంకటేశు

## 'పోస్టల్ బ్యాలెట్'ని సద్వినియోగం చేసుకోండి

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5: ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ రోజున ఓటు వేయలేని 33శాఖలకు సంబంధించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే శాఖల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు వివరించారు. నోడల్ అధికారి వద్ద ఫారం-12ను అందుబాటులో ఉంచామని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాధే కన్‌స్ట్రక్షన్‌కి బిజినెస్ అవార్డు

బంగారుపాళ్యం, ఏప్రిల్ 5: నిర్మాణ రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటించినందుకు రాధే కన్‌స్ట్రక్షన్‌కు ప్రతిష్ఠాత్మక బిజినెస్ అవార్డు వరించింది. ఈ అవార్డును ఢిల్లీలో బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి చేతులమీదుగా రాధే కన్‌స్ట్రక్షన్ చైర్మన్, టీడీపీ చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, కంపెనీ ప్రతినిధి రాధే అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న దగ్గుమళ్ల ప్రసాదరావు

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ

చిత్తూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5: కలెక్టర్ షన్మోహన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన ఎస్పీ మణికంఠ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ఎస్పీతో కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు.



## 2 నుంచి ఏపీఆర్‌సెట్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 5: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్ల భర్తీ కోసం చేపట్టిన ఏపీఆర్‌సెట్‌ను మే 2 నుంచి 5వరకు నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాదరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు రెండు విడతలుగా ఈ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్ర ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.




ఎండలో పనిచేస్తున్న కూలీలు రక్షణగా తలపై కానుగ ఆకులు - ఎండలోనే షీట్లు పరుస్తున్న కూలీలు

## నిప్పుల కొలిమిలో కూలీల పనులు

సోమల, ఏప్రిల్ 5: వారం రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉంది. నిప్పుల కొలిమిలోనే కూలీలు పనిచేస్తున్నారు. ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఎండ తీవ్రతతో కూలీలు ఉదయం 6గంటలకే టమోటా తోటల పనులకు పోయి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మళ్లీ 3 నుంచి సాయంత్రం 6గంటల వరకు పనులు చేస్తున్నారు. ఎండల నుంచి రక్షణ పొందడానికి తలపై కానుగ ఆకులు కట్టుకుని కొంత ఉపశమనం పొందుతున్నారు. కొందరు టోపీలు ధరిస్తున్నారు.

## శ్రీవారి సేవకులను చులకనగా మాట్లాడుతున్నారు

### లక్కీడిప్‌లో వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కూడా పెట్టండి - డయల్ యువర్ ఈవోలో భక్తులు

తిరుమల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): 'నేను కొన్నేళ్లుగా శ్రీవారిసేవ కోసం వస్తున్నా. అక్కడున్న ఉద్యోగులు చాలా చులకనగా మాట్లాడుతున్నారు. స్వామికి, భక్తులకు సేవ చేసేందుకు వస్తున్నాం.. అలా మాట్లాడవద్దని చెప్పండి సార్' అంటూ హైదరాబాద్‌కు చెందిన రమాదేవి శుక్రవారం టీటీడీ పరిపాలన భవనంలో జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా ఈవో ధర్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈవో స్పందిస్తూ ఇలా ప్రవర్తించడం దురదృష్టకరమని, కొంతమంది దురుసుగా మాట్లాడేవారు ఉన్నారని, వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. లడ్డూల కోసం అధిక సమయం క్యూలో నిరీక్షించాల్సి వస్తోందని నాగరాజు(హైదరాబాద్), అరుణ్(చెన్నై) ఈవోకు తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 60 కౌంటర్ల ద్వారా లడ్డూలను అందజేస్తున్నామని, వేసవి నేపథ్యంలో అదనంగా మరో 10 నుంచి 15 కౌంటర్లను ఏర్పాటు చేస్తామని ఈవో తెలిపారు. ప్రస్తుతం వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సులు రద్దు చేసిన క్రమంలో ఆ టికెట్లను లక్కీడిప్‌లో ఉంచాలని కోరగా, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఈవో బదులిచ్చారు. ఆఫ్‌లైన్ లక్కీడిప్ మెసేజ్‌లు రావడం లేదని రమేష్(జగిత్యాల), కిరణ్‌కుమార్(తిరుపతి) ఈవో దృష్టికి తీసుకువచ్చారు. యాప్ సక్రమంగానే పనిచేస్తోందని, మొబైల్ సిగ్నల్స్ సక్రమంగా లేని క్రమంలో కొందరికి మెజేస్‌లు రావడం లేదని ఈవో తెలిపారు. తిరుమలలో సిగ్నల్ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విష్ణునివాసంలో సేవకులకు సరైన వసతి లేదని రామలక్ష్మి అనే భక్తురాలు ఫిర్యాదు చేయగా, సమస్యలను పరిష్కరిస్తామని ఈవో బదులిచ్చారు.



## అన్నమయ్య కీర్తనలతో పులకించిన సప్తగిరులు





తిరుమల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊంజల్‌సేవలో నిర్వహించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానంతో తిరుమల సప్తగిరులు పులకించాయి. అహోబిల మఠం 46వ పీఠాధిపతి శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ అనుగ్రహ భాషణం చేశారు. అన్నమయ్యకు, అహోబిల మఠానికి ఎంతో అనుబంధముందన్నారు. అన్నమయ్య విద్యాభ్యాసం, వేదశాస్త్రాల అధ్యయనం ఇక్కడే సాగిందన్నారు. అహోబిలం నరసింహస్వామి అనుగ్రహంతో అన్నమాచార్యులు దీక్షపొంది మంత్రోపదేశం పొందారన్నారు. ఈ మంత్రోపదేశంలోని 32 బీజాక్షరాలతో అన్నమయ్య 32 వేల సంకీర్తనలు రచించారన్నారు. 15 ఏళ్లుగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం శ్రీవారి అనుగ్రహమన్నారు. అన్నమయ్య సంకీర్తనలను జన బాహుళ్యంలోకి తీసుకువెళ్లడానికి యువ కళాకారులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయనకు గరుడ పురాణం 1, 2 పుస్తక ప్రసాదాన్ని ఈవో ధర్మారెడ్డి అందించారు. అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు విభీషణశర్మ మాట్లాడుతూ అన్నమాచార్యుల వర్ధంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. పలు అన్నమయ్య కీర్తనలను కళాకారులు రసరమ్యంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ మల్లికార్జున, హెల్త్ అధికారి శ్రీదేవి, పేష్కార్ శ్రీహరి, ఏవీఎస్వోలు మనోహర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## పాలిసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

అమరావతి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పాలీసెట్-2024 దరఖాస్తు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ విద్యార్థులు, తల్లిదండ్రుల వినతులతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 27న యథావిధిగా జరుగుతుందని, అందులో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టంచేశారు. ప్రవేశ పరీక్షకు సన్నద్ధమయ్యే వారికోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ నెల 8 నుంచి కొత్త బ్యాచ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

## 9న స్విమ్స్‌లో ఓపీ, ఓటీలకు సెలవు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 5 : ఉగాది పండుగ సందర్భంగా స్విమ్స్‌లో ఈ నెల 9న ఓపీ, ఓటీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అత్యవసర వైద్య సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని, ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాల ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి




మృతిచెందిన రవీంద్రనాథ రెడ్డి

పాకాల, ఏప్రిల్ 5: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలోని పాకాల మండలం తోటపల్లె సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఉపాధ్యాయుడు మృతిచెందాడు. పాకాల శివశక్తినగర్‌లో వున్న ఉపాధ్యాయుడు బి.రవీంద్రనాథ రెడ్డి (55) పోలవరపుఇండ్లులోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసేవాడు. ఇటీవల పదోన్నతిపై స్కూల్ అసిస్టెంట్‌గా శాంతిపురం మండలానికి వెళ్లాడు. శుక్రవారం సెలవు కావడంతో సొంతూరికి వచ్చాడు. వ్యక్తిగత పని నిమిత్తం తిరుపతికి వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా తోటపల్లె సమీపంలో ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈయన భార్య దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ప్రమాద వార్త విన్న భార్య, సహోపాధ్యాయులు ఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుప్పానికి మరిన్ని రైళ్లు

● చంద్రబాబు లేఖకు స్పందించిన అధికారులు

కుప్పం, ఏప్రిల్ 5: కుప్పంలో ప్రజలకు మరిన్ని రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. పలు రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వమంటూ గత నెలలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాసిన లేఖకు రైల్వే శాఖ స్పందించింది. కుప్పం మీదుగా ప్రయాణించే 10 రైళ్లకు స్టాపింగ్ కోసం ప్రయోగాత్మకంగా పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా హుబ్బాలి జంక్షన్ రైల్వే అధికారులను రైల్వే మండలి డీఆర్ఎం యోగేశ్ మోహన్ ఆదేశించారు. బెంగళూరు-చెన్నై మెయిల్, ఎస్ఎంవీబీ కొచ్చువెల్లి-ఎస్ఎంవీబీ ద్వివారం హంసఫర్ ఎక్స్‌ప్రెస్, ఎఎస్ఎంవీబీ-ఎర్నాకులం - ఎస్ఎంవీబీ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్, హుబ్లీ-చెన్నై-హుబ్లీ వీక్లీ ఎక్స్‌ప్రెస్(17312/17311), హుబ్లీ-చెన్నై-హుబ్లీ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (22697/22698), యశ్వంతపూర్-లక్నో-యశ్వంత్‌పూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్, యశ్వంతపూర్-చెన్నై-యశ్వంతపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్, హుబ్లీ-కొచ్చువెల్లి-హుబ్బల్లి వీక్లీ ఎక్స్‌ప్రెస్, ఎఎంవీబీ-భువనేశ్వర్-ఎస్ఎంవీబీ వీక్లీ ఎక్స్‌ప్రెస్, ఎస్ఎంవీబీ భువనేశ్వర్-ఎస్ఎంవీబీ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు చంద్రబాబు అధికారులకు రాసిన లేఖలో ఉన్నాయి. ఈ రైళ్లను కుప్పం స్టాపింగ్ ఇచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు.

## రుయాలో కానరాని సమయపాలన

### వైద్యులు, సిబ్బంది ఆలస్యంతో రోగులకు తప్పని ఇబ్బందులు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 5 : రుయాస్పత్రిలో ఉదయం 8.30 గంటలకే ఓపీ సేవలు ప్రారంభమవుతాయి. ఓపీ చూపించుకున్న వారు వెనువెంటనే రక్తపరీక్షలు, వైద్యం కోసం ఆరోగ్యశ్రీలో పేర్లు నమోదు చేసుకోవాలి. అయితే శుక్రవారం పది గంటలకు కూడా ఆరోగ్యశ్రీ నమోదు కేంద్రంలో, రక్తపరీక్ష కేంద్రంలో సిబ్బంది రాకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పలేదు. వైద్యులు మధ్యాహ్నం 12.30 గంటల వరకే అందుబాటులో ఉంటారు. ఈలోపు ఓపీలో వారు చెప్పిన వైద్య పరీక్షలు చేయించుకుని వస్తేనే వైద్యం చేస్తారు. లేదంటే వారి కోసం మరో వారం ఆగాల్సి వస్తుంది. వైద్యం పొందాలంటే తప్పని సరిగా ఆరోగ్యశ్రీలో వివరాలు నమోదు చేసుకోవాలి. అక్కడ కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుండటంతో అవస్థలు పడుతున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందిన వారికి డిశ్చార్జి సమయంలో ఛార్జీలకు నగదు చెల్లిస్తారు. చెల్లించే వ్యక్తి నిత్యం సెలవులో ఉండటం లేదా అందుబాటులో లేకపోవడంతో ఈ పనిని రోజుకో ఉద్యోగికి అప్పగిస్తుండటంతో రోగులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఎదురవుతోందన్న విమర్శలున్నాయి.



## టీడీఆర్ బాండ్ల నిలిపివేతపై కలకలం

అప్పటికే 75శాతం బాండ్లు వినియోగం

● గత నెల 23నే పురపాలక శాఖ ఉత్తర్వులు

తిరుపతి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవలప్‌మెంట్ రైట్ (టీడీఆర్) బాండ్ల చెల్లుబాటు నిలిపివేస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కలకలం రేపింది. లావాదేవీలకు నోచుకోని టీడీఆర్ బాండ్లు చెల్లవంటూ గత నెల 23న పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి జారీ చేసిన ఉత్తర్వులు ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఉత్తర్వుల నాటికి బాండ్లను వినియోగించుకోని వారి గుండెల్లో గుబులు రేగింది. ఎక్కువ సంఖ్యలో రోడ్లను నిర్మించి తద్వారా టీడీఆర్ బాండ్లు జారీచేసి, పెద్ద మొత్తంలో లబ్ధి పొందాలని భావించిన వైసీపీ నేతల ఆలోచనలకు తాజా ఉత్తర్వులతో బ్రేకు పడింది. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పెద్దమొత్తంలో టీడీఆర్ బాండ్ల దోపిడీ జరిగిందని విపక్షాలు ఆరోపించడంతో పాటు, మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చిన నేపథ్యంలో శ్రీలక్ష్మి రెండు నెలల క్రితమే విచారణకు ఆదేశించింది. అయితే ఈ విషయమై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి నివేదిక పంపకపోగా అధికార పార్టీకి చెందిన కీలక నేతలు ఆమెపై విరుచుకుపడ్డట్టు తెలుస్తోంది. దీంతో ఆగ్రహించిన ఆమె ఏకంగా టీడీఆర్ బాండ్ల చెల్లుబాటును నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. తిరుపతిలో నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్లకు ముందుగా సరైన సర్వే చేయకపోవడంతో పాటు కొన్ని చోట్ల దౌర్జన్యకరమైన పద్ధతుల్లో భూములు తీసుకుని హడావుడిగా రోడ్ల నిర్మాణం చేపట్టడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే.మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపాదించిన మొత్తం 42 రోడ్లలో ఇప్పటివరకు నిర్మించిన 18 రోడ్లకు సంబంధించి 1121 మంది భూములు కోల్పోయారు. వీరిలో 373 మందికి టీడీఆర్ బాండ్లు జారీచేశారు. గొల్లవానిగుంట, కొర్లగుంట ప్రాంతాల్లో స్వల్పంగా భూములు కోల్పోయిన వారితో పాటు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న కొందరికి పెద్దమొత్తంలో బాండ్లు జారీ అయ్యాయి. ఇంకా 1200కు పైగా టీడీఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉంది. చదరపు గజానికి రూ.35వేల చొప్పున 2.80 లక్షల చదరపు గజాల స్వాధీనంతో కూడిన 342 టీడీఆర్ బాండ్ల జారీపై వివరణాత్మక నివేదికను సమర్పించాలని తిరుపతి కమిషనర్‌ను పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి ఆదేశించారు. మొత్తం రూ1,013 కోట్ల విలువైన టీడీఆర్ బాండ్లు జారీ చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఉత్తర్వులు వెలువడే నాటికే 75 శాతం టీడీఆర్ బాండ్ల వినియోగం జరిగిపోయిందని కార్పొరేషన్ వర్గాలు చెబుతున్నాయి.టీడీఆర్ బాండ్ల చెల్లుబాటును పూర్తిగా రద్దు చేయలేదని తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అవి చెల్లుబాటు కావని అంటున్నాయి. ఎక్కువ సంఖ్యలో రోడ్లను నిర్మించి తద్వారా టీడీఆర్ బాండ్లు జారీచేసి, పెద్ద మొత్తంలో లబ్ధి పొందాలని భావించిన వైసీపీ నేతల పన్నాగానికి తాజా ఉత్తర్వులతో బ్రేకు పడిందనే భావించవచ్చు.

## వైద్య విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 5 : తిరుపతిలో వైద్య విద్య అభ్యసిస్తున్న కె.మోక్ష(22) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. యూనివర్సిటీ పోలీసుల వివరాల మేరకు.. పద్మావతి మహిళా వైద్య కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న మోక్ష కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. రాత్రి ఇంట్లో ఉలుకూపలుకూ లేకుండా పడి ఉండడంతో తల్లిదండ్రులు గమనించి 108 అంబులెన్సులో స్విమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పక్కన నిద్ర మాత్రల డబ్బా పడి ఉండడంతో అధిక మోతాదులో మింగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. తండ్రి బాబ్జి ఫిర్యాదు మేరకు ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన మోక్ష

## బ్రాండెడ్ బీర్లు దాచేస్తున్నారు

● మందుబాబులకు జే బ్రాండ్లను అంటగడుతున్నారు





బ్రాండెడ్ బీరు - జె. బ్రాండ్ బీరు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 5 : వేసవి వచ్చిందంటే బీర్లకు సహజంగానే డిమాండ్ పెరుగుతుంది. ఎండలకు తట్టుకోలేక మద్యం ప్రియులు బీర్లు ఎక్కువగా తాగుతుంటారు. తిరుపతి జిల్లావ్యాప్తంగా ఉన్న 40 బార్లలో రోజుకు రూ.3 కోట్ల వ్యాపారం జరుగుతుంది. అయితే తాజాగా ఖర్జూరా, నాక్ అవుట్, బడ్‌వైజర్, హేవార్డ్స్ 5000, కింగ్‌ఫిషర్, కార్ల్స్ బర్గ్ వంటి బ్రాండెడ్ బీర్లు ఎక్కడా కనిపించడం లేదు. తిరుపతిలోని 16 బార్లు, ప్రభుత్వ మద్యం షాపుల్లో బ్రాండెడ్ బీర్లు దొరకడమే గగనంగా మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బ్రాండెడ్ బీర్ల స్థానంలో జే బ్రాండ్‌గా పేరుపడ్డ ఫోస్టర్, బీరా, బూమ్, బ్లాక్ బస్టర్, ఎస్ఎన్‌జె, కింగ్ ఫిషర్ స్టాండర్డ్, బ్రిటిష్ ఎంపైర్, కింగ్‌ఫిషర్ అల్ట్రా, బడ్ వంటివి కనిపిస్తున్నాయి. వాటి ధరలు బ్రాండెడ్ బీర్లకు ఏ మాత్రమూ తగ్గడం లేదు. ఉదాహరణకు కింగ్ ఫిషర్ బీరు రూ.400 అనుకుంటే అదే జే బ్రాండ్ బీరు ఫోస్టర్, బూమ్ రూ.380కి విక్రయిస్తున్నారు.సరఫరా లేదనే పేరుతో నాసిరకం మద్యాన్నే అంటగడుతున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎక్సైజ్ అధికారిని వివరణ కోరగా బ్రాండెడ్ బీర్ల ఉత్పత్తి తగ్గిపోయిన కారణంగానే సరఫరా తగ్గించామని చెప్పారు.

### గోడౌన్లకు తరలించేస్తున్నారు

ఎన్నికల సీజన్ కావడంతో వైసీపీ నాయకులు బ్రాండెడ్ బీర్లను దాచేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.తిరుపతి, శ్రీకాళహస్తి,చంద్రగిరి వంటి ప్రాంతాల్లో కొందరు వైసీపీ నాయకులు పోటీపడి బ్రాండెడ్‌తో పాటు జే బ్రాండు బీర్లను కూడా లాట్‌గా కొనుగోలు చేసి, గోడౌన్లకు తరలిస్తున్నట్లు సమాచారం. తిరుపతి శివారు ప్రాంతాల్లో ఇలాంటి గోడౌన్లు ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు.

## పేదరికాన్ని రూపుమాపడమే ధ్యేయం : టీడీపీ



రామకుప్పంలో పర్యటిస్తున్న టీడీపీ నేతలు

రామకుప్పం, ఏప్రిల్ 5: రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపడమే ధ్యేయంగా టీడీపీ కూటమి పాలన సాగిస్తుందని ఆ పార్టీ మండలం అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజినేయ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రామనగర్ కాలనీలో వారు సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ పాలనలో దగాపడ్డ పేదలు ఆర్థికంగా ఎదిగేలా చూసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రకటించారన్నారు. కార్యక్రమంలో రామకృష్ణప్ప, సలాంసాబ్, విజయ్‌కుమార్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, టీవీరవి, బాలరాజు, సుబ్రీ, సతీష్, మంజునాథ్, అవినాశ్‌రెడ్డి, ఆదిల్, అమర్‌నాథ్, ఆంజి, శంకర్, నియాజ్, బొరుగులశీన, నిసార్, నాగరాజు పాల్గొన్నారు.

## 14వ వార్డులో తాగునీటి సమస్య



కొళాయి వద్ద వేచివున్న మహిళలు

పలమనేరు, ఏప్రిల్ 5 : పలమనేరు మున్సిపాలిటీలోని 14వ వార్డులో తాగునీటి సమస్య నెలకొందని ఆ ప్రాంతవాసులు తెలిపారు. నెలరోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా చేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సరఫరా మెరుగు పరచాలని కోరుతున్నారు.

## అగ్నికి ఆహుతైన తైలం చెట్లు



చౌడేపల్లె, ఏప్రిల్5: చౌడేపల్లె సమీపంలో తానా నాగరాజు, రాజేంద్రల పొలంలో శుక్రవారం అగ్ని మంటలు చెలరేగి తైలం, చింత చెట్లు కాలిపోయాయి. వెంటనే గుర్తించిన రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది వచ్చి అగ్నిమంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.50వేలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు.

## పసుపు, కుంకుమ అలంకరణలో మారెమ్మ



పుంగనూరు రూరల్, ఏప్రిల్ 5: పుంగనూరు పాతబస్టాండ్ సమీపంలో వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం పసుపు, కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ఆలయాన్ని శుద్ధిచేసి మామిడి, వేప ఆకులతో తోరణాలు కట్టి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు ఉపవాసాలతో అమ్మవారికి చీరలు, రవికలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## పుంగనూరులో పోలీసు కవాతు



పుంగనూరు, ఏప్రిల్ 5: వచ్చే ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం పుంగనూరు పురవీధుల్లో కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి భయపడాల్సిన అవసరంలేదన్నారు. ప్రజల రక్షణ కోసం తాము పని చేస్తున్నట్లు చెప్పారు.

## బీఎస్పీ పుంగనూరు ఇన్‌చార్జిగా సురేశ్

పుంగనూరు రూరల్, ఏప్రిల్ 5: బీఎస్పీ పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వసంతపల్లె సురేశ్‌ను నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌతమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పుంగనూరులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ బీఎస్పీ అన్నారు. బహుజనుల హక్కుల కోసం పోరాటం చేసి హక్కులు సాధించుకుంటున్నట్లు వివరించారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, నాయకులు గోవింద్, సురేంద్ర, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో కాన్వొకేషన్ డే



పుంగనూరు రూరల్, ఏప్రిల్ 5: స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో శుక్రవారం ప్రైమరీ విద్యార్థులకు కాన్వొకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు పేరుప్రతిష్ఠలు తీసుకురావాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీ.చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్లు చైతన్యతేజ, సంగీత, విశ్రాంత తహసీల్దార్ రెడ్డెప్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం



పుంగనూరు, ఏప్రిల్ 5: పాడి ఆవుల కోసం నిల్వ చేసుకున్న వరిగడ్డి వామి దగ్ధం కావడంతో దాదాపు రూ. 20వేలు నష్టం జరిగినట్లు పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు. శుక్రవారం పట్టణ సమీపంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన వెంకటప్ప పశువుల కోసం వరిగడ్డిని కొనుగోలు చేసి నిల్వ ఉంచడంతో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేలోపు సగం కాలిపోయినట్లు ఆయన తెలిపారు.

## రేపు ఉగాది పురస్కారాల ప్రదానం

పలమనేరు, ఏప్రిల్5: ఉగాది పండుగను పురస్కరించుకుని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఈనెల 7వ తేది ఉదయం 9.30 గంటలకు ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సమితి అధ్యక్షులు వి.తులసినాథం నాయుడు తెలిపారు. క్రోదినామ ఉగాది మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రాజేంద్రరెడ్డి, పలమనేరు బాలాజి పాల్గొంటారని తెలిపారు.

## నేడు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా బంద్

సోమల : మదనపల్లె 220కేవీ సబ్‌స్టేషన్‌లో అంతరాయం ఉండడంతో శనివారం త్రీ ఫేస్ సరఫరా ఉండదని, సింగల్ ఫేస్ సరఫరా మాత్రమే ఉంటుందని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. కాగా శనివారం రాత్రి 2 నుంచి మరుసటి రోజు ఉదయం 6గంటల వరకు త్రీఫేస్ సరఫరా ఉంటుందన్నారు.

# టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సురేష్‌బాబు

శాంతిపురం, ఏప్రిల్ 5: టీడీపీలోనే బీసీలకు సముచిత న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఇన్‌చార్జి పీఎస్ మునిరత్నం, పార్టీ విస్తరణ విభాగ కమిటీ కన్వీనర్ డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈఎన్ఆర్ కల్యాణ మండపంలో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శరవణకుమార్(చలపతి) అధ్యక్షతన జయహో బీసీ కూటమి సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌దే అన్నారు. ఆ తరువాత నారా చంద్రబాబు బీసీలకు సబ్ ప్లాన్ ద్వారా రూ.34,475 కోట్లు ఖర్చుచేసి 4.20 లక్షల మందికి ఆదరణ పరికరాలు, కార్పొరేషన్ల ద్వారా రూ.3,700 కోట్లు బీసీలకు రుణాలు, 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. 16 యూనివర్శిటీల్లో 9 చోట్ల బీసీలను వీసీలగా నియమించిన ఘనత చంద్రబాబుదే నన్నారు. వైసీపీ పాలనలో ఒక యూనివర్శిటీకి మాత్రమే బీసీ వ్యక్తిని వీసీగా నియమించారన్నారు. కుప్పం నియోజకవర్గంలో వన్నికుల క్షత్రియ కమ్యూనిటీ భవనం, వాల్మీకి భవనం, కురబల భవనం, వడ్డెర భవనం ఇలా అనేక కులాల అభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత టీడీపీదేనన్నారు. టీడీపీ అధికారంలో వస్తే గతంలో ఉన్న బీసీల పథకాలన్నీ అమలు చేయడమే కాకుండా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి బీసీలకు అండగా నిలబడతామన్నారు. వైసీపీ పాలనలో వందల మంది బీసీలను పొట్టన పెట్టుకుని వారి కుటుంబాలను వీధిన పడేసిందని ఆరోపించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలవాలన్నారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్‌నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మురళి, క్లస్టర్ ఇన్‌చార్జిలు విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఉదయకుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, తెలుగు యువత అధ్యక్షుడు సుబ్రమణ్యం, రెస్కో మాజీ వైస్ చైర్మన్ చలపతిస్వామి, జిల్లా టీడీపీ వడ్డెర సంఘ కన్వీనర్ వెంకటేష్, ఏఎంసీ నాగరాజు, నారాయణరెడ్డి, నాగభూషణంరెడ్డి, ఈడిగ శివశంకర్‌గౌడు, రుద్రప్ప, జనసేన మండల అధ్యక్షుడు కిషోర్, బీజేపీ మండల అధ్యక్షుడు కాశీనాథ్, తెలుగు మహిళ నేతలు శ్యామల, చంద్రకళ, అనుసూయ, రూప, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచక పాలనలో ఆగిన అభివృద్ధి : టీడీపీ



మాట్లాడుతున్న కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, ఏప్రిల్ 5: వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రంలో ఐదేళ్ళుగా అభివృద్ధి ఆగిపోయిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి మునిరత్నం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం రామకుప్పంలో నిర్వహించిన జయహో బీసీ సదస్సులో వారు మాట్లాడుతూ జగన్ సీఎం కాగానే బీసీలతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని సైతం విస్మరించారన్నారు. ఐదేళ్లుగా మొద్దునిద్ర పోయిన ఎమ్మెల్సీ భరత్, ఇతర వైసీపీ నేతలకు ఎన్నికలు దగ్గర పడటంతో బీసీ కులాలు గుర్తుకు వచ్చాయన్నారు. టీడీపీ పాలనలో నిర్మాణాలు ప్రారంభమైన బీసీ కులాల కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయక పోగా, మరిన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తామంటూ హంగామా చేస్తున్నారన్నారు. తిరిగి కుప్పం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే బీసీలంతా టీడీపీ అండగా నిలిచి, ఎన్నికల్లో భారీ మెజారిటీతో చంద్రబాబుకు విజయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చిన్నికృష్ణ, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణచారి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, తెలుగుయువత అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, బీజేపీ జిల్లా కార్యదర్శి రాజసింహ, మండల అధ్యక్షుడు వెంకటేష్, నేతలు చంద్రశేఖర్, మునిరాజు, గంట్లప్పగౌడు, నాగభూషణం, మనోహర్, మహ్మద్‌రఫీ, గజేంద్ర, వేలు, పెరుమాళ్, మనీంద్రంనాగరాజు, టీవీరవి, జేయి, సుబ్రీ, మంజునాథ్, అమరనాథ్, రమేష్, రెడ్డిపురుషోత్తం, బ్రహ్మానందం, పద్మమ్మ, అనసూయ, శ్యాలమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే పింఛన్ల పంపిణీలో జాప్యం : గౌనివారి

శాంతిపురం, ఏప్రిల్ 5 : ఓటమి భయంతోనే అవ్వాతాతలకు పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జాప్యం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వృద్ధులను ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని చంద్రబాబుకు అంటకట్టి శవ రాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్ కుట్రలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో చిన్నాన్నను చంపించి చంద్రబాబుపై నెట్టి లబ్ధి పొందినట్లే పింఛన్ల పంపిణీలో వృద్ధులను చంపి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. 1.5 లక్షల సచివాలయాల సిబ్బందితో ఒక రోజులోనే పింఛన్లు పంపిణీ చేసి ఉండొచ్చని, కాని అలా చేస్తే ప్రతిపక్షాలకు లబ్ధి కలుగుతుందనే భావనతోనే ఇలా శవ రాజకీయాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా 8 రకాల సరుకులు సరఫరా చేయగా, జగన్‌రెడ్డి బియ్యానికి పరిమితం చేసి పేదలను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు 94 ఉండగా అందులో 70 పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కేటాయించకపోవడంతో అవి నిరుపయోగమయ్యాయన్నారు. 21 మంది ఎంపీలున్నా ప్రత్యేక హోదా సంగతి ఏమైయిందని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలే అధికమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 100 పథకాలకు గాలికి వదిలేశారన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజాయి, డ్రగ్స్ మాఫియాల ద్వారా వైసీపీ బడా టీమ్ లక్షల కోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో దోపిడీ పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఎలాంటి నిబంధనలు లేకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని నిరూపిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలంటే చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

# దళిత జనోద్ధారకుడు బాబూ జగ్జీవన్ రామ్







కుప్పం టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు - సోమల బస్టాండ్‌లో - పలమనేరులో జగ్జీవన్ రామ్‌కు నివాళి

కుప్పం, ఏప్రిల్ 5: దళితోద్యమ నేతల్లో కీలకమైన వ్యక్తిగా ఉంటూ దళిత జనోద్ధరణకు పాటుపడిన నిక్కమైన నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్.మునిరత్నం, కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బాబూ జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు రాజ్‌కుమార్ మాదిగ, ప్రకాశ్, పాపన్న, రవీంద్ర, కోండప్ప, గోవిందప్ప, ఉదయ్‌కుమార్, డీవీ. రామచంద్ర, టీడీపీ నాయకులు గోపీనాథ్, ప్రతాప్, అప్పు, కన్నన్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం అధ్యక్షుడు రవినాయక్ పాల్గొన్నారు.

**పలమనేరు** : మున్సిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కమిషనర్ రమణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పలమనేరు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంఎస్‌పీ నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు వెంకటాచలం మాదిగ, నాయకులు యువరాజ్, హరికృష్ణ, మల్లికార్జున, జగదీష్, మురుగేష్, శాంతికుమార్, గిరి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. సామాజిక కార్యకర్త మధుసూదన్‌రావు, యోగా గురువు నందగోపాల్ ప్రభుత్వ హోమియో వైద్యశాల వద్ద మొక్కలు నాటారు.

సోమల : సోమల బస్టాండ్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలల్లో రోగులకు పండ్లు, పాలు అందజేశారు. కార్యక్రమంలో మొగిలీశ్వర్, పి. ప్రకాశ్, ప్రభుకుమార్, టి. లక్ష్మీపతి, రమణ, శ్రీరాములు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచెర్ల** : స్థానిక బస్టాండ్ వద్ద మండల బీసీ నాయకులు శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు నారాయణస్వామి, నూరేషా, స్వచ్ఛంద సంస్థ నాయకులు వెంకటేష్, రఘురాం, ధనంజయ, రాజన్న, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లె** : స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్, ఎంఈవో సుబ్రమణ్యం, గ్రామకార్యదర్శి సదాశివయ్య, సీఆర్పీలు రామచంద్ర, షాబుద్దీన్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పుంగనూరు రూరల్** : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకుడు శ్రీరాములు, కేశవులు, బాషా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేడ్కర్ సర్కిల్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటాన్ని దళితసంఘ నాయకులు ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు శ్రీనివాసులు, చెన్నరాయుడు, న్యాయవాది శ్రీనివాసులు, కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, వెంకట్రమణ, నాగభూషణం, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అడవికి నిప్పు

సోమల, ఏప్రిల్5:సోమల పంచాయతీ చెన్నయ్యగారి పల్లె, మఠంగొల్లపల్లె సమీపంలోని గుట్టలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో శుక్రవారం సాయంత్రం నుంచి మంటలు వ్యాపించాయి. సమీప మామిడి తోటలకు, టమోటా తోటలకు మంటలు వ్యాపించకుండా ఉండేందుకు రైతులు పలు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతంలోని అడవి జంతువులు పొలాల వైపు మళ్లడంతో పంటలు ధ్వంసమైనట్లు రైతులు తెలిపారు.

## చెరకు గానుగకు నిప్పు

### రూ.3లక్షల ఆస్తి నష్టం

శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 5: గుర్తు తెలియని వ్యక్తులు చెరకు గానుగకు నిప్పు పెట్టారు. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. ఉడమలకుర్తి గ్రామ పంచాయతీ తుంగమిట్టకు చెందిన టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ ఎం.నాగరాజుకు చెందిన గానుగ షెడ్, గడ్డివాము, చెరకుతోటకు శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో గానుగ షెడ్, పెమును, మోటార్లు వైర్లు, గడ్డివామి, ఎకరా చెరకు తోట కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.3లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే ఇదేమన్నా రాజకీయ కక్షతో చేశారా? అనుమానంతో పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నగరి, ఏప్రిల్ 5: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి కంచికి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒకటి నగరి మండలంలోని వీకేఆర్‌పురం వద్ద ఉన్న బాలాజీ హోటల్ వద్ద శుక్రవారం ఉదయం ఆగింది. ప్రయాణికులంతా టిఫిన్ కోసమని బస్సు దిగారు. ఇదే బస్సు నుంచి దిగిన శ్రీకాళహస్తికి చెందిన అశోక్(26) మూత్రవిసర్జన చేయడానికి తిరుపతి- చెన్నై జాతీయ రహదారి దాటుతుండగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దాంతో యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనం వచ్చి బాధితుడిని నగరి ఏరియా వైద్యాశాలకు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించాక మృతదేహాన్ని కుటుంబీకులకు పోలీసులు అప్పగించారు. నగరి సీఐ సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుపతి కలెక్టర్‌ను కలిసిన జడ్పీ సీఈవో

చిత్తూరు రూరల్, ఏప్రిల్ 5: తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను చిత్తూరు జడ్పీ సీఈవో గ్లోరియా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## టీడీపీలోకి వైపీపీ యువనేత



రామకుప్పం, ఏప్రిల్ 5: రామకుప్పం మండలం మణీంద్రంకు చెందిన వైసీపీ యువనేత మునిరత్నం టీడీపీ గూటికి చేరారు. శుక్రవారం రామకుప్పంలో జరిగిన ఓ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారిలు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గంట్లరెడ్డి, వెంకటరమణ, కామరాజనాయక్, గజేంద్ర, జ్ఞానశేఖర్‌రెడ్డి, మంజునాథరెడ్డి, భాస్కర్, మణీంద్రంనాగరాజు, చిరంజీవి, పెరుమాళ్ పాల్గొన్నారు.

## అక్కదేవతలకు పూజలు



సోమల, ఏప్రిల్ 5: మండలంలోని గట్టువారిపల్లె వద్ద కొలువుదీరిన అక్కదేవతల ఆలయంలో శుక్రవారం భక్తులు శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. భక్తులు ఉపవాస దీక్షలుండి అక్కదేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నడింపల్లె, గురికానివారిపల్లె, చిన్న ఉప్పరపల్లె తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## మసీదుల్లో ప్రత్యేక పార్థనలు

రొంపిచెర్ల, ఏప్రిల్5: రంజాన్ మాసంలో వచ్చే నాల్గవ శుక్రవారం పురస్కరించుకుని రొంపిచెర్లలోని పెద్దమసీద్, చిన్నమసీద్, మదరసాలలో ప్రత్యేక పార్థనలు చేశారు. రంజాన్ సందర్భంగా 41 రోజులు ఉపవాస దీక్షలు చేస్తారు. శుక్రవారం పెద్ద ఎత్తున మసీద్‌లకు వెళ్లి ప్రార్థనలు చేశారు. సమస్త మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని మతగురువులు ప్రార్థించారు.

## రూ.1.45లక్షలు సీజ్

చౌడేపల్లె, ఏప్రిల్ 5: ఎలాంటి రసీదులు లేని రూ.1.45 లక్షలు నగదును సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడుతూ మండలంలోని శెట్టిపెట సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దూరుకు చెందిన అల్లాబకాష్ వద్ద తగిన రసీదులు లేకుండా రూ.1.45లక్షల నగదును గుర్తించి సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు



చౌడేపల్లె, ఏప్రిల్5: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. రాహుకాలంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ ఈవో చంద్రమౌళి పర్యవేక్షించారు.

## వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు



చౌడేపల్లె, ఏప్రిల్5 : పుదిపట్లలో వెలసిన వైష్ణవి దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణిలు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## పాము కాటుకు గురైన ద్రావిడ వర్సిటీ విద్యార్థి

గుడుపల్లె, ఏప్రిల్ 5: ద్రావిడ విశ్వవిద్యాలయంలోని మెన్స్ హాస్టల్‌లో పాము చొరబడి విద్యార్థిని కాటు వేయడంతో ఆసుపత్రి పాలయ్యాడు. శుక్రవారం మధ్యాహ్నం ద్రావిడ వర్సిటీ కంగుంది హాస్టల్ గదిలోకి పాము చొరబడి ఎంబీఏ విద్యార్థి బాబును కాటు వేయడంతో అతడు గట్టిగా కేకలు వేశాడు. సహచర విద్యార్థులు పాము కాటు గురైన బాబును కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాబుకు చికిత్స అందించి పరిస్థితి బాగా ఉండడంతో డిశ్చార్జి చేశారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

సోమల, ఏప్రిల్ 5: మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను శుక్రవారం పుంగనూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు సౌకర్యాలు కల్పించాలన్నారు. మరుగుదొడ్లు, నీటి సరఫరా, ఫర్నీచర్ వంటి సౌకర్యాలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించాలన్నారు.

## బాటగంగమ్మకు విశేష పూజలు



బైరెడ్డిపల్లె, ఏప్రిల్ 5 : పట్టణంలో వున్న బాట గంగమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేంద్ర అమ్మవారికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపారు పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పీహెచ్‌సీలో అన్నదానం

గంగాధరనెల్లూరు, ఏప్రిల్ 5: గంగాధరనెల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వందమందికి అన్నదానం చేశారు. చిత్తూరుకు చెందిన కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, చిత్తూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.వి.శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు పాపిరెడ్డి, డాక్టర్లు దుర్గాదేవి, ప్రవీణ్‌లు కలిసి శుక్రవారం పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు, సిబ్బందికి అన్నదానం చేశారు. సీహెచ్‌వో శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు షైలా, ధర్మేంద్ర, కదిరివేల్ పాల్గొన్నారు.

## ఘాట్‌లో రోడ్డు ఎత్తు తగ్గించండి



కార్వేటినగరం, ఏప్రిల్ 5: కార్వేటినగరం నుంచి పచ్చికాపలం వైపుగా వెళ్లే దారిలో పెద్ద కనుమ వద్ద ఘాట్‌లో రోడ్డు ఎత్తును తగ్గించాలని వాహనచోదకులు కోరుతున్నారు. పెద్ద కనుమ వద్ద రోడ్డు ఎత్తును తగ్గించడం వల్ల రాకపోకలకు సాఫీగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఆర్టీసీ బస్సులు ఈ రోడ్డును ఎక్కలేక ప్రమాదాలబారిన పడిన సందర్భాలూ ఉన్నాయి. రోడ్డు ఎత్తును ఓ ఐదు మీటర్లు తగ్గించడం వల్ల సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు చెబుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



అశోక్ మృతదేహం

నగరి, ఏప్రిల్ 5: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి కంచికి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒకటి నగరి మండలంలోని వీకేఆర్‌పురం వద్ద ఉన్న బాలాజీ హోటల్ వద్ద శుక్రవారం ఉదయం ఆగింది. ప్రయాణికులంతా టిఫిన్ కోసమని బస్సు దిగారు. ఇదే బస్సు నుంచి దిగిన శ్రీకాళహస్తికి చెందిన అశోక్(26) మూత్రవిసర్జన చేయడానికి తిరుపతి- చెన్నై జాతీయ రహదారి దాటుతుండగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దాంతో యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనం వచ్చి బాధితుడిని నగరి ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించాక మృతదేహాన్ని కుటుంబీకులకు పోలీసులు అప్పగించారు. నగరి సీఐ సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## వెదురుకుప్పంలో 94 శాతం పింఛన్ల పంపిణీ

వెదురుకుప్పం, ఏప్రిల్ 5: వెదురుకుప్పం మండలంలోని 13 గ్రామ సచివాలయాల్లో 94 శాతం మందికి సామాజిక భద్రత పింఛన్లను శుక్రవారం సాయంత్రానికి పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మండలంలో 8,229 పెన్షన్లు ఉండగా.. 7,729 మందికి పంపిణీ చేయగా, 93.92 శాతం పూర్తయినట్లు అధికారిక లెక్క.

## పేదలకు అన్నదానం



గుడిపాల, ఏప్రిల్ 5: మండలకేంద్రమైన గుడిపాలలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టుకూరుపల్లి గ్రామానికి చెందిన సాంబశివ నాయుడు, కస్తూరి, పవన్ కుటుంబ సభ్యులు భోజనం వితరణ చేశారు. టీడీపీ నాయకులు కిట్టు, రవి నాయుడు, శేఖర్, ఆనంద్ యాదవ్, సుబ్రహ్మణ్యం, శంకర్ చౌదరి, కేపీ బాబు తదితరులు పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** మండలంలోని బీపీఎస్‌కే కాంప్లెక్స్ వద్ద శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఎన్‌పీ భాస్కర్ నాయుడు కుమార్తె ప్రతిభ, కిషోర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పేదలకు భోజనం వితరణ చేశారు. నాయకులు జయచంద్ర నాయుడు, శ్రీనివాసులు, జనార్దన్ గౌడ్, లోకనాథం నాయుడు, కొండేటి శివ, వంశీ చౌదరి, రాధాక్రిష్ణమ నాయుడు, హరిప్రసాద్, సూరి నాయుడు, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



తవణంపల్లె, ఏప్రిల్ 5: చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్ అన్నారు. శుక్రవారం ఈచనేరి పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి కోదండయాదవ్, మండల అధ్యక్షుడు గాలి దిలీప్, మాజీ జడ్పీటీసీ వెంకటేష్‌చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్‌కుమార్, చిట్టెమ్మతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి కలెక్టర్‌ను కలిసిన జడ్పీ సీఈవో



చిత్తూరు రూరల్, ఏప్రిల్ 5: తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను చిత్తూరు జడ్పీ సీఈవో గ్లోరియా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు



చౌడేపల్లె, ఏప్రిల్ 5: ప్రముఖ పుణ్య క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. రాహుకాలంలో అమ్మ వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ ఈవో చంద్రమౌళి పర్యవేక్షించారు.



## బాటగంగమ్మకు విశేష పూజలు

బైరెడ్డిపల్లె, ఏప్రిల్ 5: పట్టణంలో వున్న బాట గంగమ్మ ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేంద్ర అమ్మవారికి విశేషా లంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపారు పలు వురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అగ్నికి ఆహుతైన తైలం చెట్లు

చౌడేపల్లె, ఏప్రిల్5: చౌడేపల్లె సమీపంలో తానా నాగరాజ, రాజేంద్రల పొలంలో శుక్రవారం అగ్ని మంటలు చెలరేగి తైలం, చింత చెట్లు కాలిపోయాయి. వెంటనే గుర్తించిన రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది వచ్చి అగ్నిమంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.50వేలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

సోమల, ఏప్రిల్ 5: మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను శుక్రవారం పుంగనూరు నియోజక వర్గం ఎన్నికల అధికారి మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు సౌకర్యాలు కల్పించాల న్నారు. మరుగుదొడ్లు, నీటి సరఫరా, ఫర్నీచర్ వంటి సౌకర్యాలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించాలన్నారు.



## షిఫ్టు కరెంటుతో రైతులకు తిప్పలు

విజయపురం, ఏప్రిల్ 5: రెండు షిఫ్టుల్లో కరెంటు ఇవ్వడం వల్ల ఇబ్బంది పడుతున్నామని శ్రీహరిపురం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీహరిపురం ఫీడర్‌లో గ్రూప్-ఏ షిఫ్టులో ఉదయం 8.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, గ్రూప్-బీ షిఫ్టులో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారని రైతులు చెబుతున్నారు. ఈ మార్పు వల్ల కూలీలు కూడా రావడం లేదని, దీనివల్ల రెట్టింపు వ్యయం అవుతున్నదని ఆషాది ప్రకాష్‌యాదవ్ (తెలుగు యువత) ఆరోపించారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబు మాట్లాడుతూ.. లోడ్ ఎక్కువ కావడం వల్ల ఉన్నతాధికారుల ఆదేశాలతో రెండు షిఫ్టుల్లో సరఫరా చేస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారం కావడానికి నెల రోజుల సమయం పడుతుందన్నారు.

## చెరకు గానుగకు నిప్పు: రూ.3లక్షల ఆస్తి నష్టం



కాలి పోయిన గానుగ షెడ్

శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 5: గుర్తు తెలియని వ్యక్తులు చెరకు గానుగకు నిప్పు పెట్టారు. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. ఉడమలకుడితి గ్రామ పంచాయతీ తుంగమిట్టకు చెందిన టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ ఎం.నాగరాజుకు చెందిన గానుగ షెడ్, గడ్డివాము, చెరకుతోటకు శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో గానుగ షెడ్, పెమును, మోటార్లు వైర్లు, గడ్డివామి, ఎకరా చెరకు తోట కాలి బూడిదయ్యాయి. సూమారు రూ.3లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే ఇదేమన్నా రాజకీయ కక్షతో చేశారా? అనుమానంతో పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.

## కనికల దొన కాలిబాట ఆక్రమణ



కార్వేటినగరం, ఏప్రిల్ 5: కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని కనికల దొనకు వెళ్లే కాలిబాటను కొందరు ఆక్రమించేశారు. కార్వేటినగరం సంస్థానాధీశుల పాలనా కాలం నుంచి కనికల దొనకు వెళ్లటానికి ఈ బాటను ఉపయోగించేవారు. ప్రస్తుతం ఈ కాలిబాట ఉన్న ప్రదేశంలో ఐరెన్ ఫెన్సింగ్ వేసేశారు. దీన్ని తొలగించి, కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని స్థానికులు కోరుతున్నారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే రైతుభరోసా రూ.20వేలు

● గురజాల జగన్మోహన్ నాయుడు





కోటూరులో గురజాల జగన్మోహన్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు - ఏఎల్‌పురంలో తాపీ పనిచేస్తున్న గురజాల ప్రతిమ

గుడిపాల, ఏప్రిల్ 5: టీడీపీ అధికారంలోకి రాగానే రైతు భరోసా పథకం కింద ఏడాదికి రూ.20వేలను రైతులకు అందిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడు, గురజాల ప్రతిమ తెలిపారు. శుక్రవారం మండలంలో వారు వేర్వేరుగా పర్యటించారు. మరకాలకుప్పం, బొమ్మసముద్రం, గట్రాళ్ళమిట్ట, నంగమంగళం, మండి క్రిష్ణాపురం, ఏఎల్‌పురం, 197 రామాపురంలో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే అన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, నేతలు అనిల్ కుమార్, వైవీ రాజేశ్వరి, మాజీ జడ్పీటీసీ బాలాజినాయుడు, నాగరాజ్ యాదవ్, గుర్రప్ప నాయుడు, దొరబాబు, వాసురెడ్డి, చంద్ర మోహన్, చంద్రశేఖర్, దొరబాబు, మహిళా నేతలు ఉదయ, సుమతి, దీపశ్రీ, శిల్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



మురుగేష్ గౌండర్ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న గురజాల జగన్మోహన్ నాయుడు

### మురుగేష్ గౌండర్ కుటుంబానికి ఆర్థికసాయం

గుడిపాల మండలంలోని రామభద్రాపురం పంచాయతీ చుక్కావారి పల్లె గ్రామంలో పింఛన్ తీసుకోవడానికి వెళ్తూ మృతిచెందిన మురుగేష్ గౌండర్ కుటుంబానికి గురజాల జగన్మోహన్ నాయుడు తమవంతు ఆర్థికసాయాన్ని అందజేశారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యం చెప్పారు. ఆయనవెంట రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి, మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ పళణి, టీడీపీ నాయకులు ఆనంద్ యాదవ్, రవి నాయుడు, శివలింగా రెడ్డి, మోహన్ తదితరులున్నారు.

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు



గంగనపల్లె మసీదులో మాట్లాడుతున్న జుహూరి

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 5: నగరంలోని ముస్లింలు షబ్ -ఎ-ఖదర్ పండుగను భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. రంజాన్ చివరి వారంలో ముందుగా వచ్చే శనివారం సమాజశ్రేయస్సు కోసం మసీదుల్లో ప్రార్థనలు చేయడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గంగనపల్లె మసీదులో ప్రభుత్వ ఖాజీ నమీమూల్లా జుహూరి జునైది ఆధ్వర్యంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. అలాగే నగరంలోని పలు మసీదుల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసిన దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

చిత్తూరు సిటీ, ఏప్రిల్ 5: జగ్జీవన్ రామ్ జయంతిని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమావేసి, ఘన నివాళి అర్పించారు. చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, నేతలు సురేంద్రకుమార్, కోదండ యాదవ్ మోహన్‌రాజ్, జనసేన నేతలు ఆరణి కవిత, మురళి రెడ్డి, బీజేపీ నేతలు అట్లూరి శ్రీనివాసులు, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు రూరల్:** మున్సిపల్ పార్కు వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పూలమాల వేసి, నివాళి అర్పించారు. నాయకులు నాగరాజు, గోపీనాథ్, రమాదేవి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** తగ్గువారిపల్లెలోని అంబేడ్కర్ భవన్ వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి దళితనాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విశ్రాంత ఎంఈవో చంద్రన్, హేమచంద్ర, చిన్నదురై, శ్రీరాములు, రఘుపతి, శేఖర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు (సెంట్రల్):** ఎస్సీయూ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి, ఎస్సీయూ ఉద్యమ వ్యవస్థాపకుడు వీణా విజయరామరాజు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి, నివాళి అర్పించారు. నాయకులు గంటా మోహన్, మదన్‌మోహన్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, చంద్రన్, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## 14నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు

చిత్తూరు కల్చరల్, ఏప్రిల్ 5: కోదండరామాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం నాయుడు, అర్చకులు వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 25వ తేదీతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. అలాగే గిరింపేట సీబీరోడ్డులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల తొమ్మిదో తేదీనుంచి శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకుడు కేఎన్ కుమార్, అర్చకుడు కిషోర్ అయ్యంగార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా మహాలక్ష్మీ యాగం



గంగాధరనెల్లూరు, ఏప్రిల్5: వేపంజేరిలోని లక్ష్మీ నారాయణస్వామి గుడికి అనుబంధంగా ఉన్న అష్ట లక్ష్మీ ఆలయంలో మహాలక్ష్మీ యాగం, అభిషేకం పూజలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈపూజలకు బెంగళూరుకు చెందిన సూర్యప్రకాష్ ఉభయదారుగా వ్యవహరించారు. అలాగే హైదరాబాదుకు చెందిన అడ్వొకెట్ వసంతకుమార్ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలోని ప్రధాన విగ్రహాలకు పట్టువస్త్రాలు, ముంబైకి చెందిన మురళి.. అష్టలక్ష్మీ ఆలయంలోని అన్ని విగ్రహాలకు పట్టువస్త్రాలు, పంచెలును వేపంజేరి నూతన ఆలయట్రస్టీ కేఎస్ వాసుకు అందజేశారు. సుమిత్రాశ్రీధర్, ఆలయ మేనేజర్ నల్లా వెంకటేశులురెడ్డి, అర్చకులు విష్ణుస్వామి, గోవిందస్వామి, ద్వివేది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నదానం

గంగాధరనెల్లూరు, ఏప్రిల్ 5: గంగాధరనెల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వందమందికి అన్నదానం చేశారు. చిత్తూరుకు చెందిన కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, చిత్తూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.వి.శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు పాపిరెడ్డి, డాక్టర్లు దుర్గాదేవి, ప్రవీణ్‌లు కలిసి శుక్రవారం పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు, సిబ్బందికి అన్నదానం చేశారు. సీహెచ్‌వో శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు షైలా, ధర్మేంద్ర, కదిరివేల్ పాల్గొన్నారు.

## రూ.1.45 లక్షల సీజ్

చౌడేపల్లె, ఏప్రిల్ 5: ఎలాంటి రసీదులు లేని రూ.1.45 లక్షలను సీజ్ చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆయన మాట్లాడుతూ మండలంలోని శెట్టిపెట సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దూరుకు చెందిన అల్లాబకాష్ వద్ద తగిన రసీదులు లేకుండా రూ.1.45లక్షలను గుర్తించి సీజ్ చేసి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## మేం గెలిస్తే రూ.4వేల పింఛనిస్తాం

**మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్: గాలి భానుప్రకాష్**



కేవీపీఆర్‌పేటలో పర్యటిస్తున్న భానుప్రకాష్

నగరి ఏప్రిల్ 5: సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీని గెలిపిస్తే రూ.4000 పింఛను, మరమగ్గ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తెలిపారు. నగరి పట్టణ పరిధిలోని కేవీపీఆర్‌పేటలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భానుప్రకాష్ మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో నగరిలో నేచిన వస్త్రాలకు దేశ, విదేశాల్లో గిరాకీ ఉండేదని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మరమగ్గ కార్మికులు రోజువారీ కూలీలుగా వెళుతున్నారని.. ఈపాపం జగన్‌రెడ్డి, రోజాలదేనని చెప్పారు. జగన్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. నగరి పట్టణ కార్యదర్శి శ్రీనివాసన్, మాణిక్యవాసన్, రజని, నటరాజన్, రాజా, రామచంద్ర, మేఘనాథ, అయ్యప్పన్, వీకేఎస్‌వాసు, రుక్కుం బాలాజి, నూరుల్లా, మీరా, శ్రీనివాసులురెడ్డి, మధునాయుడు, టీఎన్‌టీయూసీ బాలాజి, సురేష్‌నాయుడు, గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### గుండ్రాజకుప్పంలో టీడీపీ ప్రచారం

**నగరి:** సైకిల్‌గుర్తుకు ఓటేసి.. ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాష్‌ను గెలిపించాలని మండల టీడీపీ నాయకులు కోరారు. గుండ్రాజకుప్పం పంచాయతీలో శుక్ర వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, కార్యదర్శి పురుషోత్తంనాయుడు, మహిళా రాష్ట్ర అధికారప్రతినిధి మీరా, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజి, నాయకులు కృష్ణారెడ్డి, బాలసురేష్‌నాయుడు, ధనంజయ రాజు, లక్ష్మీపతిరాజు, మునీంద్ర, చిన్నబ్బరాజు, నారాయణ స్వామి నాయుడు, బాబునాయుడు, రవిరాజు, భాస్కర్‌రాజు, భాస్కర్‌మందడి, వరదరాజులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే పింఛన్ల పంపిణీలో జాప్యం : గౌనివారి

శాంతిపురం, ఏప్రిల్ 5 : ఓటమి భయంతోనే అవ్వాతాతలకు పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జాప్యం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వృద్ధులను ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని చంద్రబాబుకు అంటకట్టి శవ రాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్ కుట్రలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో చిన్నాన్నను చంపించి చంద్రబాబుపై నెట్టి లబ్ధి పొందినట్లే పింఛన్ల పంపిణీలో వృద్ధులను చంపి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. 1.5 లక్షల సచివాలయాల సిబ్బందితో ఒక రోజులోనే పింఛన్లు పంపిణీ చేసి ఉండొచ్చని, కాని అలా చేస్తే ప్రతిపక్షాలకు లబ్ధి కలుగుతుందనే భావనతోనే ఇలా శవ రాజకీయాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా 8 రకాల సరుకులు సరఫరా చేయగా, జగన్‌రెడ్డి బియ్యానికి పరిమితం చేసి పేదలను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు 94 ఉండగా అందులో 70 పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కేటాయించకపోవడంతో అవి నిరుపయోగమయ్యాయన్నారు. 21 మంది ఎంపీలున్నా ప్రత్యేక హోదా సంగతి ఏమైయిందని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలే అధికమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 100 పథకాలకు గాలికి వదిలేశారన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజాయి, డ్రగ్స్ మాఫియాల ద్వారా వైసీపీ బడా టీమ్ లక్షల కోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో దోపిడీ పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఎలాంటి నిబంధనలు లేకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని నిరూపిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలంటే చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

## వైసీపీ అరాచక పాలనలో ఆగిన అభివృద్ధి

రామకుప్పం, ఏప్రిల్ 5: వైసీపీ అరాచక పాలనలో ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి మునిరత్నం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం రామకుప్పంలో నిర్వహించిన జయహో బీసీ సదస్సులో వారు మాట్లాడుతూ జగన్ సీఎం కాగానే బీసీలతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని సైతం విస్మరించారన్నారు. ఐదేళ్లుగా మొద్దునిద్ర పోయిన ఎమ్మెల్సీ భరత్, ఇతర వైసీపీ నేతలకు ఎన్నికలు దగ్గర పడటంతో బీసీ కులాలు గుర్తుకు వచ్చాయన్నారు. టీడీపీ పాలనలో నిర్మాణాలు ప్రారంభమైన బీసీకులాల కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయకపోగా, మరిన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తామంటూ హంగామా చేస్తున్నారన్నారు. తిరిగి కుప్పం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే బీసీలంతా టీడీపీకి అండగా నిలిచి, ఎన్నికల్లో భారీ మెజారిటీతో చంద్రబాబుకు విజయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణ చారి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, తెలుగు యువత అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, బీజేపీ జిల్లా కార్యదర్శి రాజసింహ, మండల అధ్యక్షుడు వెంకటేష్, నేతలు చంద్రశేఖర్, మునిరాజు, గంట్లప్పగౌడు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే బీసీలకు న్యాయం

శాంతిపురం, ఏప్రిల్ 5: టీడీపీలోనే బీసీలకు సముచిత న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఇన్‌చార్జి పీఎస్ మునిరత్నం, పార్టీ విస్తరణ విభాగ కమిటీ కన్వీనర్ డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈఎస్ఆర్ కల్యాణ మండపంలో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శరవణకుమార్(చలపతి) అధ్యక్షతన జయహో బీసీ కూటమి సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌దే అన్నారు. ఆ తరువాత నారా చంద్రబాబు బీసీలకు సబ్ ప్లాన్ ద్వారా రూ.34,475 కోట్లు ఖర్చుచేసి 4.20 లక్షల మందికి ఆదరణ పరికరాలు, కార్పొరేషన్ల ద్వారా రూ.3,700 కోట్లు బీసీలకు రుణాలు, 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. 16 యూనివర్శిటీల్లో 9 చోట్ల బీసీలను వీసీలుగా నియమించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వైసీపీ పాలనలో ఒక యూనివర్శిటీకి మాత్రమే బీసీ వ్యక్తిని వీసీగా నియమించారన్నారు. కుప్పం నియోజకవర్గంలో వన్నికుల క్షత్రియ కమ్యూనిటీ భవనం, వాల్మీకి భవనం, కురబల భవనం, వడ్డెర భవనం ఇలా అనేక కులాల అభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత టీడీపీదేనన్నారు. టీడీపీ అధికారంలో వస్తే గతంలో ఉన్న బీసీల పథకాలన్నీ అమలు చేయడమే కాకుండా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి బీసీలకు అండగా నిలబడతామన్నారు. వైసీపీ పాలనలో వందల మంది బీసీలను పొట్టన పెట్టుకుని వారి కుటుంబాలను వీధిన పడేసిందని ఆరోపించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలవాలన్నారు.

## పాము కాటుకు గురైన ద్రావిడ వర్సిటీ విద్యార్థి

గుడుపల్లె, ఏప్రిల్ 5: ద్రావిడ విశ్వవిద్యాలయంలోని మెన్స్ హాస్టల్‌లో పాము చొరబడి విద్యార్థిని కాటు వేయ డంతో ఆసుపత్రి పాలయ్యాడు. శుక్రవారం మధ్యాహ్నం ద్రావిడ వర్సిటీ కంగుంది హాస్టల్ గదిలోకి పాము చొరబడి ఎంబీఏ విద్యార్థి బాబును కాటు వేయడంతో అతడు గట్టిగా కేకలు వేశాడు. సహచర విద్యార్థులు పాము కాటు గురైన బాబును కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాబుకు చికిత్స అందించి పరిస్థితి బాగా ఉండడంతో డిశ్చార్జి చేశారు.

## అడవికి నిప్పు

సోమల, ఏప్రిల్5:సోమల పంచాయతీ చెన్నయ్యగారి పల్లె, మఠంగొల్లపల్లె సమీపంలోని గుట్టలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో శుక్రవారం సాయంత్రం నుంచి మంటలు వ్యాపించాయి. సమీప మామిడి తోటలకు, టమోటా తోటలకు మంటలు వ్యాపించకుండా ఉండేందుకు రైతులు పలు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతంలోని అడవి జంతువులు పొలాల వైపు మళ్లడంతో పంటలు ధ్వంసమైనట్లు రైతులు తెలిపారు.

## గడ్డివామి దగ్ధం

పుంగనూరు, ఏప్రిల్ 5: పాడి ఆవుల కోసం నిల్వ చేసుకున్న వరిగడ్డి వామి దగ్ధం కావడంతో దాదాపు రూ. 20వేలు నష్టం జరిగినట్లు పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు. శుక్రవారం పట్టణ సమీపంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన వెంకటప్ప పశువుల కోసం వరిగడ్డిని కొనుగోలు చేసి నిల్వ ఉంచడంతో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేలోపు సగం కాలిపోయినట్లు ఆయన తెలిపారు.